# పెద్దవంగర'లో వారాంతపు సంత

**● రేపటి (శుక్రవారం) నుండి ప్రారంభం ● ఎక్స్ రోడ్డు సమీపంలో ఏర్పాటు ● వ్యాపారులు అధిక సంఖ్యలో తరలి రావాలి ● సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్**






**పెద్దవంగర జనవరి 7(తొలి అక్షరం):** మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. రేపటి నుండి (ప్రతి శుక్రవారం) మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు సమీపంలో వారంతపు సంత ఏర్పాటుకు ఇటీవల నూతన పాలక వర్గం, గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ ఆధ్వర్యంలో తీర్మానం చేసింది. ఈ మేరకు పాలక వర్గం మండలంలో సంత ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మండల ప్రజలు సుధీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న సంత కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం సంత నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో సంతలు ఏర్పాటు చేసుకొని కావాల్సిన సరుకులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో రైతులు కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ స్థానికంగా వ్యాపార అభివృద్ధి చెందాలన్నారు. అధిక సంఖ్యలో వ్యాపారస్తులు తరలిరావాలని, అన్ని రకాల సరుకులను ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కోరారు

## రోడ్డుపై ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలి: ఎస్ఐ ప్రమోద్ కుమార్ గౌడ్





**పెద్దవంగర జనవరి 7(తొలి అక్షరం):** మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా సెంటర్లో ద్విచక్ర వాహనదారులకు అవగాహనా ఇచ్చిన ఎస్ ఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ వెహికల్ చెకింగ్ రోడ్డు భద్రత లో భాగంగా హెల్మెట్ లేని వాహనదారులను ఆపి హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే వచ్చే నష్టాలు ప్రమాదాల గురించి ఒక్క కుటుంబం లో పెద్దదిక్కు ఉన్న వారు ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు అయొక్క కుటుంబం పరిస్థితి ఎలావుంటుంది అనే విషయాలు తెలియచేసారు అంతే కాకుండా. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ చేపించుకోవాలి లేని సమయంలో వాహనదారులకు ఏదయినా యక్సిడెంట్ అయినప్పుడు బండికి కానీ డ్రైవింగ్ చేసేవారికి మరియు ఎదురుగ వచ్చిన వాహనానికి ఇన్సూరెన్స్ ద్వారా కంపెనీ నుండి క్లైమ్ చేసుకోవచ్చు తెలియజేయడం జరిగింది ఈకార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాజారామ్. మద్దెల సుధాకర్ వాహనదారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదాల నివారణకే నో హెల్మెట్- నో పెట్రోల్ నినాదాలతో మిర్యాలగూడ రూలర్ సీఐ ప్రసాద్ , వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య బైక్ ర్యాలీ






**తొలి అక్షరం/మడుగులపల్లి/జనవరి 7:** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మిర్యాలగూడ రూరల్ సీఐ ప్రసాద్ మరియు మాడుగుల పల్లి వేములపల్లి ఎస్సైలు కృష్ణయ్య వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో వేములపల్లి నుండి మాడుగులపల్లి టోల్ ప్లాజా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశానుసారం నో హెల్మెంట్ నో పెట్రోల్ అనే నినాదంతో వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అదేవిధంగా పెట్రోల్ కోసం సిబ్బందిపై ఒత్తిడి తెచ్చే వాహనదారులపైనే కాకుండా హెల్మెట్ లేని వారికి పెట్రోల్ పోసిన సిబ్బందిపై కూడా సీసీ కెమెరాల ఆధారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని వాటిని అరికట్టేందుకే ఈ నిబంధనలు కఠినంగా అమలు చేస్తునట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**- షాద్ నగర్ ఏసీపీ లక్ష్మనారాయణ**

**- ఏసీపీ మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్**




**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 07:** ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని షాద్నగర్ ఏసీపీ లక్ష్మనారాయణ అన్నారు. కొత్తూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షడు ఎర్రోళ్ల జగన్ నూతన సంవత్సరం సందర్భంగా షాద్నగర్ ఏసీపీ లక్ష్మనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మనారాయణ మాట్లాడుతూ.. సర్పంచుల సంఘం చొరవకు హర్షం వ్యక్తం చేస్తూ, పోలీసు–ప్రజాప్రతినిధుల సహకారంతో మండలంలో చట్టం, వ్యవస్థ పటిష్టంగా ఉండేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు సర్పంచులతో కలిసి పనిచేస్తామని తెలిపారు. కొత్తూరు సర్పంచుల సంఘం అధ్యక్షడు ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ..నూతన సంవత్సరంలో పోలీసు శాఖతో సమన్వయంతో మండల అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఏసీపీ లక్ష్మనారాయణ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంజర్ల ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు పాలొగొన్నారు.

## జానపద కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న జిల్లా అధ్యక్షులు చిన్నపాక సంజయ్ కుమార్




**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 7:** హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర సదస్సులో జిల్లా అధ్యక్షులు చిన్నపాక సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా జానపద కళాకారులు ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల జానపద కళాకారులు సంఘంలో సభ్యులుగా చేరిన జానపద కళాకారులకు జిల్లా అధ్యక్షులు చిన్నపాక సంజయ్ కుమార్ చేతుల మీదుగా రవీంద్ర భారతి ప్రాంగణంలో గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా జానపద కళాకారులు ఉపాధ్యక్షురాలు సురుపంగ సుగుణ జిల్లా కమిటీ సభ్యులు ఆడెపు మహేందర్ మూటకొండూరు మండలం అధ్యక్షులు కచ్చగళ్ళ భాష ఉపాధ్యక్షులు మల్లేష్ రామన్నపేట మండల అధ్యక్షులు ఎల్లయ్య కమిటీ సభ్యులు మహేష్ యాదాద్రి భువనగిరి జిల్లా జానపద కళాకారులు కోలాటం కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## కందికొండ ఉప్పలమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై ఆర్థిక సహాయం

**● అందచేసిన బంజర్ పల్లి సర్పంచ్ రమేష్ రాథోడ్, ఉపసర్పంచ్ ఎర్ర సుజాత -రాజు**





**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 7:** వరంగల్ జిల్లా నిక్కుంట మండల పరిధిలోని బంజరపల్లి గ్రామ వాస్తవ్యులు కందికొండ ఎల్లయ్య - యాకయ్య ల తల్లి వారు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో మరణించగా వారి దశదినశీ కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులకు స్థానిక ఎన్నికల లో నిరుపేద కుటుంబశీ లో ఎవరైనా మరణించిన చో 5000 రూపాయలు ఆర్థికంగా ఆదుకుంట అని ఇచ్చిన హామీ ప్రకారం ఆర్థిక సహాయం అందచేసిన సర్పంచ్ రమేష్ రాథోడ్, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్ర సుజాత -రాజు జనగాం వెంకటేశ్వర్లు, తీర్నల్,సర్వర్, కందికొండ రాజు, పొన్నాల స్వామి, కోమల్ రెడ్డి, ఎర్ర మహిపాల్, భాస్కర్, రఫీ,విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నీళ్ల మధ్య కర్తవ్యానికి అర్థం చెప్పిన కూతురు... తండ్రికి తలకొరివి పెట్టిన లావణ్య

**● విశ్రాంత ఏఎస్ఐ బైరు మురళి అంత్యక్రియల్లో మనసును కదిలించిన దృశ్యం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 7:** ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగరం గ్రామానికి చెందిన విశ్రాంత ఏఎస్ఐ బైరు మురళి (68) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి వార్త వెలువడగానే చిన్ననాగరం గ్రామం మొత్తం విషాదంలో మునిగిపోయింది. నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవే ధ్యేయంగా పోలీస్ శాఖలో తన సేవలను అంకితం చేసిన బైరు మురళిడ పదవీ విరమణ అనంతరం కూడా గ్రామంలో గౌరవనీయుడిగా జీవించారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం గ్రామానికి తీరని లోటుగా మారింది. తండ్రి అంత్యక్రియల సమయంలో ఆయన కూతురు లావణ్య సంప్రదాయాలకు అతీతంగా తండ్రికి తలకొరివి పెట్టి కర్తవ్యానికి, ప్రేమకు కొత్త నిర్వచనం ఇచ్చింది. తండ్రి పట్ల ఆమె చూపిన అపారమైన అనురాగం, ధైర్యం అక్కడున్న ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలించింది. ఆ దృశ్యం చూసిన గ్రామస్తులు, బంధువులు కన్నీళ్లను ఆపుకోలేకపోయారు

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 7:** తేదీ 7/ 1/ 2026 రోజున రామన్నపేట పట్టణ కేంద్రంక్రీడల్లో యువత రాణించేలా దాతలు ప్రోత్సహించాలని బిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ నేత షేక్ చాంద్ అన్నారుఇటీవల గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ఆర్ బి ఎల్ సెవెన్ హిల్స్ క్రికెట్ టీం సభ్యులకు బుధవారం ఎస్కే చాంద్ టీ షర్టులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో విజయం సాధించాలని యువత చెడు మార్గాలను అనుసరించకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ సూచించారు ఈ కార్యక్రమంలో బిర్రు వెంకటక్, పాండు, ఎండి ఆరిఫ్, నిక్కి, శ్రీశైలం, బత్తుల శివ, నరేష్ పాల్గొన్నారు

## యూరియా అందుబాటులో ఉంది

**- ఏజాజ్ అలీ ఖాన్వ్యవసాయ అధికారి రామన్న పేట**



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 7:** రామన్నపేట మండల వ్యాప్తంగా రైతులకు కావలసినంత యూరియా అందుబాటులో ఉంది వాని వివరాలు1521 సొసైటీ(సింగిల్ విండో కార్యాలయం)ఆగ్రోస్ లో 200రామన్నపేటఆగ్రోస్ కక్కిరేణి 340ప్రవేట్ డీలర్ల దగ్గర కూడా ఉన్నదియూరియాకు రామన్నపేటలో కొరతలేదు రైతులు ఎవరు అధైర్య పడవద్దురైతులకు కావలసినంత యూరియా అందుబాటులో ఉన్నది బయోమెట్రిక్ ద్వారా కావచ్చు ఓటీపీ ద్వారా యూరియా అందరికీ అందుతుంది కావున మండల రైతులు సద్వినియోగం చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి ఏజాజ్ అలీ ఖాన్ పత్రికా ప్రకటనలో తెలిపినారు

## నిషేధిత మాంజా అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 7:** రామన్నపేట గ్రామానికి చెందినా కావేటి సతీష్ తండ్రి బాలనరసింహా, తేదీ 06.01.2026 రోజు సాయంత్రం తన ఇంట్లో ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమముగా నిషేధిత చైనా మాంజా ను కలిగి ఉన్నడనె సమాచారం తో ఎస్సై రామన్నపేట ఆదేశానుసారం రామన్నపేట పోలీసు సిబ్బంది అయిన ప్రశాంత్, రాఘవేందర్ లు వెళ్లి తన ఇంట్లో తనిఖీలు చేయగా 10 బండిల్స్ చైనా మాంజా కలవు. చైనా మాంజా ను అమ్మడం కాని, నిల్వ ఉంచడం కాని నేరం కావున అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. రామన్నపేట మండలం లో ఎవరైనా ప్రభుత్వ నిషేదించిన చైనా మంజాను కలిగి ఉన్నట్లయితే వారి పై చట్టపరంగా చర్యలు తీసుకోనబడును ఇట్లుడి. నాగరాజు ఎస్సై రామన్నపేట

## నేడు బోడుప్పల్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**- బోడుప్పల్ విద్యుత్ శాఖ ఏఈ ఎన్. వేణుగోపాల్**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), జనవరి7:** వేసవి కార్యాచరణ ప్రణాళిక పనుల దృష్ట్యా గురువారం బోడుప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. 33/11 కేవీ బోడుప్పల్ సబ్‌స్టేషన్ నుంచి వెళ్లే 11 కేవీ బృందావన్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు బోడుప్పల్ విద్యుత్ శాఖ ఏఈ ఎన్. వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. **అంతరాయం కలిగే ప్రాంతాలు:** రాఘవేంద్ర కాలనీ, బృందావన్ కాలనీ, సాయి మారుతీ నగర్, ఉడా లక్ష్మ నగర్, బోడుప్పల్ మెయిన్ రోడ్డులోని సిద్దార్థ స్కూల్ పరిసర ప్రాంతాలు, ఆకృతి టౌన్‌షిప్,కేశవ నగర్. కావున పైన పేర్కొన్న కాలనీల వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## సిఐని కలిసిన సిరిపురం సర్పంచి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 7:** రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిసిన సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డిఅనంతరం వారిని సాల్వతో సత్కరించి సిరిపురం గ్రామ పాలకవర్గాన్ని పరిచయం చేసినారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి మూడుదుడ్ల అనూష రమేష్ నాయకులు పున్న వెంకటేశం కునూరు ముత్తయ్య ఎల్లా సంజీవరెడ్డి కోనూరు లింగస్వామి రాపోలు స్వామి మందడి ఉపేందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు

## రామన్నపేట కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 7:** నూతనంగా గెలుపొందిన రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా గరిక సత్యనారాయణ కి గొంగడి కప్పి సన్మానం చేసినారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమద్ జమీరుద్దీన్ మోటే లక్ష్మణ్ పెద్ద కురుమ కడగంచి ఎల్లయ్య సెల్ వో జి గొరిగ శేఖర్ మోటే సంతోష్ కుమార్ మోటి శీను గొరిగే బీరప్ప మోటి బీరప్ప బీరుమల్లు మోటి బీరయ్య ముత్యాలు మిరియాల మహేష్ మోటో గోపాల్ అరిగే బాల్రాజ్ మోటే నగేష్ తిందాం లింగస్వామి బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ నందిగామ ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామ కార్యదర్శి

### - ముగ్గురు అధికారులపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 07:** నందిగామ మండలంలో ప్రభుత్వ యంత్రాంగంలో చోటు చేసుకుంటున్న అవినీతికి ఏసీబీ అధికారులు చెక్ పెట్టారు. భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతుల పేరుతో రెండున్నర లక్షల డిమాండ్ చేయగా... లక్షన్నర బాధితుడు అందించాడు. మిగతా లక్ష రూపాయలు అందించే క్రమంలో నందిగామ మండల ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ్ సింగ్, ఈదులపల్లి గ్రామ కార్యదర్శి చెన్నయ్యలను రంగారెడ్డి జిల్లా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈదులపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి భవన నిర్మాణానికి అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా అధికారులు ఫైల్ ముందుకు కదలకుండా అడ్డంకులు పెట్టినట్లు తెలుస్తోంది. చివరకు లంచం ఇవ్వకపోతే పనులు పూర్తికావని స్పష్టం చేస్తూ రూ. లక్ష ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారు. బాధితుడు ఈ వ్యవహారాన్ని ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో డీఎస్పీ ఆధ్వర్యంలో ట్రాప్ నిర్వహించారు. బుధవారం నందిగామ మండల కార్యాలయంలో లంచం స్వీకరిస్తున్న సమయంలోనే ముగ్గురు అధికారులను అదుపులోకి తీసుకున్నారు. రసాయన పరీక్షల్లో వారి చేతులపై లంచానికి సంబంధించిన గుర్తులు బయటపడ్డాయి. ఈ ఘటన జిల్లాలో సంచలనం రేపింది. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు తమ పదవులను దుర్వినియోగం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముగ్గురిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టుకు తరలించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కేసులో ఇతర అధికారుల ప్రమేయం ఉందా అనే కోణంలో ఏసీబీ విచారణ ముమ్మరం చేసింది.



## అన్యాయం ఎదుర్కోవడంలో ప్రజల గొంతుగా వరిపల్లి అనిల్ కుమార్ నిర్భయ పోరాటం

- బాధితుల పక్షంలో నిలిచి న్యాయం కోసం నిరంతర సమరం
- యువశక్తితో సమాజంలో సరికొత్త చైతన్యం సృష్టించేందుకు ప్రతివేళ ప్రయత్నం
- అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యనికి ప్రతికూలంగా సాహసపూర్వక ఉద్యమం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 7:** మహబూబాబాద్,సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా, దానికి ఎదురుగా నిలబడి పోరాడే నిర్భయ తత్వానికి ప్రతిరూపం వరిపల్లి అనిల్ కుమార్ అని ఆయన స్పష్టంగా ప్రకటించారు. ప్రజల బాధలను ప్రత్యక్షంగా తెలుసుకుని, బాధితుల పక్షంలో నిలబడి న్యాయం జరిగే వరకు వెనకడుగు వేయకుండా పోరాటం చేయడంనే తన జీవిత ధ్యేయమని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పేదలు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న అక్రమాలు, అవినీతి, అధికారుల నిర్లక్ష్యలను ఆయన ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ముందున్నారు. ప్రజలపై జరుగుతున్న దోపిడీలను బయటపెట్టి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుల్లి పరిష్కారం సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, భయభ్రాంతులకు లోనుకాకుండా ప్రజల గొంతుగా నిలబడటమే తన సిద్ధాంతమని అనిల్ కుమార్ స్పష్టం చేశారు. అవసరమైతే ప్రజల కోసం రోడ్డెక్కి ఉద్యమాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గ్రామాల్లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల అక్రమ కబ్జాలు, రైతుల సమస్యలు, నిరుద్యోగ యువత సమస్యలపై ఆయన పోరాటం ప్రజల్లో విశేష స్పందన పొందుతుందని అన్నారు. యువతను సంఘటితం చేసి, వారిలో చైతన్యం నింపుతూ సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రజల విశ్వాసం, మద్దతుతో అన్యాయాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తూ సమాజంలో న్యాయం, సమానత్వం, పారదర్శకతలను సాధిస్తానని ధీమాతో తెలిపారు.

## పేద కుటుంబానికి అండగా ఎన్జీఎఫ్: మానవత్వాన్ని చాటుకున్న సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్

- బెజ్జం లచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం పంపిణీ
- కష్టకాలంలో బాసటగా నిలుస్తాం: ఎన్జీఎఫ్ సంస్థ అధ్యక్షుల భరోసా




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 7:** నెల్లికుదురు మండల కేంద్రంలోని బ్రాహ్మణ కొత్తపల్లి:ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే పరమావధిగా ఎన్జీఎఫ్ సంస్థ తన ఉదారతను చాటుకుంది. బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన బెజ్జం లచ్చమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబం పుట్టెడు దు'ఖంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎన్జీఎఫ్ సంస్థ అధ్యక్షులు మరియు గ్రామ సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ ఈరోజు బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. లచ్చమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన ఆయన, ఆ కుటుంబానికి కొండంత అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి తక్షణ అవసరాల నిమిత్తం సంస్థ తరపున 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. గ్రామంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చినా ఎన్జీఎఫ్ సంస్థ ఎల్లప్పుడూ ముందుండి సహాయం అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పాల్గొన్న సభ్యులు:ఈ కార్యక్రమంలో ఎన్జీఎఫ్ సంస్థ సభ్యులు ఎస్కే అజీమ్, ఉమేష్, రమణ, నవీన్, గ్రామస్తులు జెల్ల సోమయ్య, బెజ్జం రవి మరియు మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కష్ట కాలంలో అండగా నిలిచిన సర్పంచ్ మరియు ఎన్జీఎఫ్ బృందాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## ముదిరాజ్ సంఘాలను బలోపేతం చేస్తాం

- ఆరు మండలాల అధ్యక్షుల పనితీరుపై పర్యవేక్షణ
- షాద్‌నగర్ తాలూకా అధ్యక్షుడు మంగ వెంకటేష్ ముదిరాజ్




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 07:** షాద్‌నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంగ వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తాలూకా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజుల భవిష్యత్ కార్యాచరణ, ఆరు మండలాల అధ్యక్షుల పనితీరు పర్యవేక్షణ, గ్రామ కమిటీల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ముదిరాజులు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎదగాలనే లక్ష్యంతో షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలు, టౌన్, మున్సిపల్ ప్రతి వార్డులో కమిటీలు ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందిస్తామని మంగ వెంకటేష్ ముదిరాజ్ తెలిపారు. సంఘాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి పూర్తి బాధ్యత కార్యవర్గ సభ్యులదేనని స్పష్టం చేశారు. మూడు సమావేశాలకు హాజరుకాని కార్యవర్గ సభ్యులపై క్రమశిక్షణ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంఘం కోసం నిబద్ధతతో పని చేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని, ప్రతి ఒక్కరికీ విలువ ఇస్తూ ముదిరాజుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. రాబోయే తరాలకు దిక్సూచిగా నిలిచేలా సంఘం పని చేస్తుందని పేర్కొన్నారు. ముదిరాజులు రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని ఈ సమావేశంలో నేతలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షుడు నల్ల మౌని బిక్షపతి ముదిరాజ్, యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్, మంగ అశోక్ ముదిరాజ్, కోశాధికారి కొండె యాదయ్య ముదిరాజ్, ఫరక్‌నగర్ మండల అధ్యక్షుడు కుడుముల బాలరాజ్, కార్యనిర్వాహకులు పిట్టల అంజయ్య ముదిరాజ్, రాయికల్ సంద శీను ముదిరాజ్, నాయకులు జంగా రాజు ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, మండల నాయకులు సతీష్ ముదిరాజ్, గూడూరు సురేష్ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, బాలయ్య ముదిరాజ్, మేకల వెంకటేష్ ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.



## జనసేన అంటేనే జనాల కోసం..

- ముమ్మరంగా బీసీ జనసేన కమిటీల నియమాలు.
- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు గా ఎల్పాటి రాజ్ కుమార్ ఎన్నిక.
- వికారాబాద్ జిల్లా అధ్యక్షులు గా కలేతి మదన్ కుమార్ నియామకం.
- హాజరైన జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 07:** గ్రామాల్లో బీసీలకు ఉన్న సమస్యలు,అవసరరాలు గుర్తించి పరిష్కారం చూపడమే బీసీ జనసేన ముందడుగు వేస్తుందని వెల్లడించారు జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప...బుధవారం పట్టణంలో నియోజకవర్గం అధ్యక్షులు జక్కుల జలజ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, వికారాబాద్ జిల్లాలకు సంబందించిన అధ్యక్షలను నియమించారు. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు చంద్రశేఖర్ అప్ప,జిల్లా మహిళా అధ్యక్షులు కాటం భాగ్యలక్ష్మ గౌడ్,జిల్లా అధ్యక్షులు గా బోయ చెన్నయ్య,గౌరవ అధ్యక్షులు మేకల వెంకటేష్ ముదిరాజ్,గద్దమిది రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ,,, గ్రామాలు,మండలాలు,నియోజకవర్గాల వారీగా బీసీ జనసేన కమిటీలకు శ్రీకారం చుట్టడమే మా అంతిమ లక్ష్యం అన్నారు. ముఖ్యంగా పాఠశాలలో,హాస్టల్లల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు,ఇబ్బందులను పరిష్కారం చూపి వారికి అవగాహనా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీ జనసేన అంటేనే జనాల కోసం అనేలా ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసేన అధికార ప్రతినిధి జక్కుల స్రవంతి ముదిరాజ్,టౌన్ అధ్యక్షులు రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుకన్య చారి,శ్రీధర్ వర్మ ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వపు 'భుజం' తట్టిన వేళ.. కన్నీటి పర్యంతమైన చిన్ననాగారం!

- కన్నీటి వీడ్కోలులో 'పెద్దన్న'గా నిలిచిన ఉపసర్పంచ్ సతీష్
- బాధలో తోడు.. అంతిమయాత్రలో నీడ..



**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 07:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్ననాగారం గ్రామంలో సాధారణంగా పదవుల్లో ఉన్నవారు ప్రోటోకాల్స్ చూసుకుంటారు.. హోదాలను వెతుక్కుంటారు. కానీ, ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామంలో మాత్రం ఒక అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమైంది. పదవి కంటే మానవత్వం గొప్పదని, హోదా కంటే తోటి మనిషి కష్టం మిన్న అని నిరూపించారు ఆ గ్రామ ఉపసర్పంచ్ సతీష్.గ్రామానికి చెందిన విశ్రాంత ఏఎస్ఐ బైరు మురళి మరణం ఆ గ్రామంలో పెను విషాదాన్ని నింపింది. మురళి గారి అంతిమయాత్ర సాగుతున్న వేళ, ఒక ప్రజాప్రతినిధిగా కాకుండా ఆ ఇంటి బిడ్డగా సతీష్ కదిలారు. శ్మశాన యాత్రలో స్వయంగా బుజ్జనం (పాడె) ఎత్తుకొని ముందడుగు వేయడం చూసి గ్రామస్తులందరూ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. **మానవత్వానికి నిలువుటద్దం:** "కష్టంలో ఉన్నప్పుడు ఎవరు పెద్ద కాదు, ఎవరు చిన్న కాదు.. మన మనిషిని కోల్పోయినప్పుడు అందరం ఒక్కటే" అంటూ సతీష్ పలికిన మాటలు అక్కడి వారిని ఆలోచింపజేశాయి. అంత్యక్రియల క్రతువులో ఆద్యంతం తానై ఉండి, దుఃఖంలో మునిగిపో యిన ఆ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నూరిపోస్తూ ఆయన చేసిన సాయం వర్ణనాతీతం. **గ్రామస్తుల ప్రశంసలు:** సతీష్ చేసిన ఈ పని కేవలం ఒక బాధ్యతగా కాకుండా, మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. "నాయకుడు అంటే అధికారం చెలాయించేవాడు కాదు.. ఆపదలో అండగా నిలిచేవాడని సతీష్ నిరూపించారు" అని గ్రామస్తులు కొనియాడారు. రాజకీయం వేరు.. బంధుత్వం వేరు అని భావించే ఈ రోజుల్లో, మనిషికి మనిషి తోడుండాలనే గొప్ప సందేశాన్ని ఆయన చాటిచెప్పారు.నేడు చిన్ననాగారం గ్రామ చరిత్రలో ఈ ఘట్టం చిరస్థాయిగా నిలిచిపోతుంది. సతీష్ చూపిన ఈ సేవాభావం, తోటి వారిపై ఆయనకు ఉన్న ప్రేమాభిమానాలు యువతకు, ఇతర నాయకులకు ఆదర్శంగా నిలిచాయి.

## వర్షాధార ప్రాంత అభివృద్ధి కార్యక్రమంతో రైతులకు ఊతం

- షాద్‌నగర్ నియోజకవర్గంలో 205 మంది రైతులకు లబ్ధి

**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 07:** షాద్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు . శంకర్ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వర్షాధార ప్రాంత అభివృద్ధి కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని 205 మంది రైతులకు లబ్ధి చేకూరిందని తెలిపారు.ఒక్కో రైతుకు రూ.30,000 విలువైన సహాయం అందించామని పేర్కొన్నారు.పాడి పశువులు కలిగి కూరగాయల సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్కో యూనిట్‌లో భాగంగా ఒక్క రైతు ఖాతాలో నేరుగా రూ.10,000 నగదు జమ చేయడంతో పాటు,కూరగాయల పెట్టెలు 18, తేనెటీగల పెంపకానికి ఒక పెట్టె, వర్మీకంపోస్ట్ తయారీకి రెండు షీట్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం రైతులను కూరగాయల సాగు వైపు ప్రోత్సహిస్తూ ఆదాయ వనరులు పెంచేందుకు చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే . శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్లాస్టిక్ బుట్టలు, వర్మీ బెడ్లను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిషన్ రావు, ఉద్యాన అధికారి హిమ బిందు, ఉద్యాన విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, అలాగే అనేక గ్రామాల రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



